# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

డిజిటల్ పత్రిక

గురువారం 27.08.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## గ్రామాల నుంచి
# ఒలింపిక్స్ దాకా

రాష్ట్రంలో క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యం

కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ అవగాహన ఒప్పందం..2036 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించేలా ప్రోత్సాహం..

'ఎక్స్'లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



3లో..

# రాధాకృష్ణ.. ఒళ్ళు దగ్గర పెట్టుకో

హైదరాబాద్ : తెలంగాణలో నిజమైన, నిజా యితీ ఉద్యమకారులున్నరు. నిజాయితీకి నిలువుటద్దంలాగా ఉద్యమ సమయంలో పార్లమెంట్‌లో కొట్లాడిన అసలైన కాంగ్రెస్ నా యకులం. తమ లాంటి వ్యక్తులను కించి పరిచే విధంగా కథనాలు రాస్తున్న ఏబీఎన్ , ఆంధ్రజ్యోతి పత్రికపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డా రు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడా రు. తప్పుడు కథనాలు రాస్తే ఇకపై సహించ బోమని హెచ్చరించారు. కొందరు వ్యక్తులకు మద్దతు తెలుపుతూ తనలాంటి వారిని బల హీనపరిచేం దుకు ప్రయత్నిస్తున్న ఏబీఎన్ , ఆంధ్రా మీడియా తమకు అవసరం లేదని వెల్లడించారు.



- తప్పుడు కథనాలు రాస్తే ఇకపై సహించబోం
- ఆంధ్ర మీడియా ఛానళ్లు మాకు సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం లేదు

2లో..

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వార్నింగ్

ఏం చేద్దాం?..అసమ్మతిపై వేటా..లేటా?

డిప్యూటీ సీఎం భట్టితో కాంగ్రెస్ పార్టీ నేతల కీలక భేటీలు

తొలుత కొండా మురళి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ఆ తర్వాత మంత్రులు ఉత్తమ్‌కుమార్, శ్రీధర్‌బాబు

తాజా పరిణామాలపై చర్చలు..అనంతరం బెంగళూరుకు భట్టి

అక్కడ ఖర్గేతో భేటీకి అవకాశం..ఇప్పటికే సస్పెన్షన్‌పై క్రమశిక్షణ కమిటీ సిఫార్సు

వేటేస్తే పార్టీకి నష్టమనే భావన..మధ్యేమార్గ చర్యలపై సమాలోచన



కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండా సురేఖ, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి వివాదం తారస్థాయికి చేరింది. దీనిపై ఏదో ఒక నిర్ణయం తీసుకొనే దిశగా పార్టీ అధిష్ఠానం ఫోకస్ పెట్టినట్టుగా తెలిసింది. ఇందులో భాగంగానే బుధవారం కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. మంత్రుల వరుస భేటీలు, కీలక వ్యాఖ్యలతో గోలగోలగా మారింది. ఇప్పటికే ఈ వివాదం పరిష్కార బాధ్యతను పార్టీ అధిష్ఠానం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అప్పగించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే బుధవారం ప్రజా భవన్‌లో కొండా మురళి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఒకేసారి భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. ఆ తర్వాత కొద్ది సేపటికే మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు సైతం భట్టితో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

## నేపాల్‌లో వరదలు..8 మంది మృతి

### 105 మంది భారతీయులు గల్లంతు



**ఖాట్మండు :** నేపాల్‌లో బుధవారం వరదలు సంభవించాయి. ఈ వరదలు టిబెట్ నుంచి మొదలై నేపాల్‌లోకి పోటెత్తాయని నేపాల్ పోలీసులు, అధికారులు వెల్లడించారు. ఈ వరదల వల్ల నేపాల్‌లోని భోటె కోషి నది ఉప్పొంగి నువాకోట్, ధాడింగ్ జిల్లాలను ముంచెత్తింది. ఈ ఘటనలో 8 మంది చనిపోయారని, 105 మంది భారతీయులు సహా ఇతరులు గల్లంతయ్యారని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభినారాయణ్ కఫ్లే వెల్లడించారు. సరిహద్దులోని టిబెట్ నుంచి నేపాల్‌లోకి ప్రవేశించిన వరద వల్ల అనేక గ్రామాలు కొట్టుకుపోయాయి.ఈ వరదల వల్ల కనీసం 384 మంది యాత్రికులు గల్లంతయ్యారు. వీరిలో 291 మంది విదేశీయుల్లో 105 మంది భారతీయులు, 93 మంది నేపాలీయులు గల్లంతయ్యారని నేపాల్ టూరిజం బోర్డు వెల్లడించింది. రసువా జిల్లాలో కనీసం 26 మంది పోలీసులు సిబ్బంది గల్లంతయ్యారని సమాచారం. నేపాల్ సైన్యం హెలికాప్టర్లు, విపత్తు నివారణ సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టింది. అలాగే జలవిద్యుత్ కేంద్రాలు దెబ్బతి న్నాయి. నేపాల్ ప్రధాన మంత్రి బాలేంద్ర షా నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంజ్ అథారిటీతో అత్యవసరం సమావేశం నిర్వహించారు. వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.సహాయక చర్యలు చేపట్టేందుకు వైద్యులు, అధికారులను ఆదేశించారు.జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కురిసే రుతుపవన వర్షాలవల్ల దక్షిణాసియాలో తరచుగా వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి సంఘటనలు సంభవిస్తున్నాయి. వాతావరణ మార్పులే వీటికి కారణమని సైంటిస్టులు చెబుతున్నారు.

## సుస్మితను ప్రశ్నించే హక్కు మాకు లేదు

స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉంది

సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుంది

ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి

ఆమె వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతం

'మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?'

కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామం

కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం

ఉప ముఖ్యమంత్రితో తాను ఎలాంటి చర్చ చేయలేదు

కాంగ్రెస్ నేత కొండా మురళి



**హైదరాబాద్:** సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రా యాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నా రు.సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు.ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు. 'మా బిడ్డ చేసిన వ్యాఖ్య లతో మాకేం సంబంధం?' అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు. కాగా, వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్‌రెడ్డి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వ తంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. సుస్మిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది. అలాగే సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి కొండా సురేఖను వివరణ కోరాలని పీసీసీ నిర్ణయించింది. అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు.

## ఆయిల్‌పామ్ సాగుకు భారీ ప్రోత్సాహం కోసం కార్యాచరణ



2

# ఏం చేద్దాం? అసమ్మతిపై వేటా..లేటా?



## బుజ్జగింపులా...బెదిరింపులా?

## డిప్యూటీ సీఎం భట్టితో కాంగ్రెస్ పార్టీ నేతల కీలక భేటీలు

**డిప్యూటీ సీఎం భట్టితో కాంగ్రెస్ పార్టీ నేతల కీలక భేటీలు**

**తొలుత కొండా మురళి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

**ఆ తర్వాత మంత్రులు ఉత్తమ్‌కుమార్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**తాజా పరిణామాలపై చర్చలు**

**అనంతరం బెంగళూరుకు భట్టి**

**అక్కడ ఖర్గేతో భేటీకి అవకాశం**

**ఇప్పటికే సస్పెన్షన్‌పై క్రమశిక్షణ కమిటీ సిఫార్సు**

**వేటేస్తే పార్టీకి నష్టమనే భావన**

**మధ్యేమార్గ చర్యలపై సమాలోచన**



4లో..

**హైదరాబాద్, ఆగస్టు 26 :** కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండా సురేఖ, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి వివాదం తారస్థాయికి చేరింది. దీనిపై ఏదో ఒక నిర్ణయం తీసుకొనే దిశగా పార్టీ అధిష్ఠానం ఫోకస్ పెట్టినట్టుగా తెలిసింది. ఇం దులో భాగంగానే బుధవారం కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. మం త్రుల వరుస భేటీలు, కీలక వ్యాఖ్యలతో గోలగోలగా మారింది. ఇప్పటికే ఈ వివాదం పరిష్కార బాధ్యతను పార్టీ అధిష్ఠానం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అప్పగించిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగానే బుధవారం ప్రజా భవన్‌లో కొండా మురళి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఒకేసారి భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. ఆ తర్వాత కొద్ది సేపటికే మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు సైతం భట్టితో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకున్నది. భేటీల సంగతి ఇలా ఉంటే అనంతరం భట్టి హుటాహుటిన బెంగళూరు వెళ్లారు. అక్కడ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఇక్కడి పరిణామాలపై పార్టీ అధ్యక్షుడికి వివరించడంతో పాటు నివే దిక ఇచ్చే అవకాశం ఉన్నదనే చర్చ జరుగుతున్నది.కొండా మురళి, రాజ గోపాల్‌రెడ్డి ఇద్దరూ ఒకేసారి భట్టితో భేటీ కావడం, వారిద్దర్నీ ఒకేసారి కూర్చో బెట్టి మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. భేటీలో ఆ ఇద్దర్నీ బుజ్జగిం చారా? లేక బెదిరించారా? అనే చర్చ జరుగుతున్నది. వాస్తవానికి ఇప్పటికే ఇటు మంత్రి కొండా సురేఖపై, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిపై వేటు వేయాలంటూ క్రమశిక్షణా సంఘం నివేదిక ఇచ్చింది. మంత్రి సురేఖపై వేటు వేస్తే అది పార్టీ, ప్రభుత్వంపై తీవ్ర ప్రభావం చూపుతుందనే ఆందోళన పార్టీ, ప్రభుత్వ పెద్ద ల్లో నెలకొన్నట్టు తెలిసింది.బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం, అందులోనూ మహిళ కావడంతో పార్టీ పెద్దలు ఆలోచనలో పడ్డట్టు సమాచారం. ఒకవేళ వేటు వస్తే అది ఒక్క కొండా సురేఖతో ఆగిపోదని, ఈ ప్రభా వం ఎక్కడికి పోతుందోననే ఆందోళన నెలకొన్నట్టు తెలిసింది. ఒకవేళ ఇద్దరిపైనా వేటు వేస్తే ఆ తర్వాత చాలా మంది నేతలపై వేటు వేయాలనే డిమాండ్లు వినిపిస్తాయనే చర్చ జరుగుతున్నది. ఈ నేపథ్యంలో అధిష్ఠానం నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్న ది.అయితే భట్టితో భేటీ తర్వాత ఇటు కొండా మురళి, అటు రాజగోపాల్‌రెడ్డి మరోసారి నిరసన గళాన్ని వినిపించడం హాట్‌టాపిక్‌గా మారింది. ఎప్పటిలాగే తమ తప్పేం లేదని వారు తేల్చిచెప్పారు. తన కూతురు వ్యాఖ్యలతో తనకేం సంబంధమని మురళి స్పష్టంచేయగా, అసలు తాను ఎవరికీ వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయలేదని రాజగోపాల్‌రెడ్డి చెప్పడం గమనార్హం.

## రాధాకృష్ణ.. ఒళ్ళు దగ్గర పెట్టుకో

**తప్పుడు కథనాలు రాస్తే ఇకపై సహించబోం**

**ఆంధ్ర మీడియా ఛానళ్లు మాకు సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం లేదు**

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వార్నింగ్**

**హైదరాబాద్:** తెలంగాణలో నిజమైన, నిజాయితీ ఉద్యమకారులున్నరు. నిజాయితీకి నిలువుటద్దంలాగా ఉద్యమ సమయంలో పార్లమెంట్‌లో కొట్లాడిన అసలైన కాంగ్రెస్ నాయకులం. తమ లాంటి వ్యక్తులను కించపరిచే విధంగా కథనాలు రాస్తున్న ఏబీఎన్ , ఆంధ్రజ్యోతి పత్రికపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పుడు కథనాలు రాస్తే ఇకపై సహించబోమని హెచ్చరించారు. కొందరు వ్యక్తులకు మద్దతు తెలుపుతూ తనలాంటి వారిని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తున్న ఏబీఎన్ , ఆంధ్రా మీడియా తమకు అవసరం లేదని వెల్లడించారు. మీడియా ముసుగులో తెలంగాణలో తమలాంటి నిజాయితీగల రాజకీయ నాయకులని కించపరిచే విధంగా చేస్తున్న ఆంధ్ర మీడియా ఛానళ్ళకు వార్నింగ్ ఇస్తున్నానని అన్నారు.తెలంగాణ కోసం కొట్లాడి సాధించుకున్నాం. ఇంకా ఆంధ్రా మీడియా మీదా ఆధారపడి తెలంగాణ వ్యక్తులు ఎవరూ పనిచేయడం లేదని వెల్ల డించారు. ఏబీఎన్ లాంటి 100 ఛానళ్లు, పేపర్లు పెట్టే శక్తి మాకు ఉంది . తాము అనుకుంటే ఇక్కడ ఏ ఛానల్ ఉండదు, ఏ పేపర్ ఉండదని హెచ్చ రించారు. మీడియా అంటే, జర్నలిస్టులు అం టే గౌరవం ఉందని తమ గురించి ఏబీఎన్ లాంటి పత్రికలు కథనాలు రాసేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టు కొని రాయాలని రాధాకృష్ణకు సూచించారు.

# ఆయిల్‌పామ్ సాగుకు భారీ ప్రోత్సాహం కోసం ప్రత్యేక కార్యాచరణ

### మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, ఆగస్టు 26:**

తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగుకు భారీ ప్రోత్సాహం కోసం ప్రత్యేక కార్యాచరణకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వరి పంటకు లాభదాయక ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ విస్తరణపై ప్రభుత్వం ఫోకస్ పెట్టిందన్నారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. సూర్యాపేటలో ఇంటిగ్రేటెడ్ ఆయిల్‌పామ్ హబ్ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ఆసక్తి కనబరుస్తోందని చెప్పారు. కోదాడ - హుజూర్‌నగర్ నుంచే ఆయిల్‌పామ్ విస్తరణ ప్రారంభించాలని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. సూర్యాపేట - ఖమ్మం -కొత్తగూడెం జిల్లాలతో భారీ ఆయిల్‌పామ్ కారిడార్‌కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.రైతుకు ఆదాయం.. సాగునీటికి పొదుపు.. రాష్ట్రానికి పరిశ్రమే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రైతును వరి నుంచి మళ్లించాలంటే మెరుగైన ఆదాయం, మార్కెట్ భరోసా ఉండాలని అన్నారు. ఫార్మ్ టు ఇం డస్ట్రీ విధానంలో ఆయిల్ పామ్ సాగు - ప్రాసెసింగ్‌కు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలి పారు. సబ్బులు, పామ్ ఆధారిత వినియోగ వస్తువుల తయారీకి భవిష్యత్‌లో అవకాశం ఉందన్నారు. తెలంగాణలో ప్రస్తుతం 3.12 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు అవుతుందని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 65,691 మంది రైతులు ఆయిల్‌పామ్ సాగులో భాగస్వామ్యం అయ్యారని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఆయిల్ పామ్ విస్తరణకు ఇప్పటి వరకు రూ. 515.84 కోట్ల వ్యయం అయిందని వివరించారు. 20 23 డిసెంబర్ తర్వాత కొత్తగా 1.29 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు అవుతోందని స్పష్టం చేశారు. 2026 - 27లో మరో 21, 230 ఎకరాలకు ఆయిల్ పామ్ విస్తరణ చేస్తామ న్నారు. సూర్యాపేటలో ప్రస్తు తం 5,753 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు అవు తోందని వివరించారు. ఆయిల్‌పామ్ తోటలతో స్థిరపడితే దాదాపు 30 ఏళ్ల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. భారీ ప్రాసెసింగ్ యూనిట్ కోసం ఎఫ్ఎఫ్‌బీ లభ్యతపై రిలయన్స్ క్షేత్ర స్థాయి అధ్యయనం చేస్తుందని తెలిపారు. త్వరలో కో దాడ, హుజూ ర్‌నగర్, సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెంలో రిలయన్స్ సంస్థ ప్రతినిధుల పర్యటిస్తారని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. వరి కొనుగోలు, రవాణా, మిల్లింగ్, నిల్వపై ప్రభుత్వ భారాన్ని తగ్గించ డమే లక్ష్యమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ విస్తరణతో సాగునీటిపై ఒత్తిడి తగ్గించి రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఆయిల్ పామ్ కార్యక్రమంతో ప్రస్తుతం 14 కంపెనీల అనుసంధానం అయ్యాయన్నారు. వంట నూనెల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో తెలంగాణ కీలక పాత్ర వహిస్తుందని మంత్రి ఉత్తమ్ చెప్పారు.



# ఆధునిక యాంటీ షిప్ క్రూయిజ్ క్షిపణిని పరీక్షించిన చైనా

### రాడార్‌కు దొరకని టెక్నాలజీ

**బీజింగ్ :** చైనా ఇటీవల వరుసగా ఆధునిక ఆయుధాల్ని పరీక్షిస్తోంది. తాజాగా స్టీల్త్ యాం టీ షిప్ క్రూయిజ్ మిస్సైల్‌ను పరీక్షించింది. ఇది బ్లాక్, రాడార్ అబ్సార్బింగ్ కోటింగ్ డిజైన్‌తో తయారైన క్షిపణి. అంటే, నల్లటి రం గుతో రాడార్లకు చిక్కకుండా, రహ స్యంగా దూసుకెళ్లే క్షిపణి. ఈ తరహా క్షిపణు లు రాడార్లకు చిక్కే అవకాశాలు చాలా తక్కువ గా ఉంటాయి.తాజాగా ప్రయోగించిన క్షిపణి గతంలో ప్రయో గించిన వైజే-18ఏ క్షిపణికి ఆధునిక వెర్షన్ అని సమాచారం. ఇది నౌకా విధ్వంసక క్రూయిజ్ క్షిపణి. అంటే, శత్రువుల యుద్ధ నౌకలపై దాడి చేయగలదు. సముద్రంలోని చైనా యుద్ధ నౌక నుంచి వర్టికల్ లాంఛ్ ప్యాడ్ ద్వారా ఈ క్షిపణిని పరీక్షించారు. ఇది అత్యాధునిక, నౌకా విధ్వంసక క్షిపణిగా నిపుణులు చెబుతున్నారు. ఈ క్షిపణిపై బ్లాక్ కోటింగ్ ఉండటం వల్ల ఇది రాడార్లు గుర్తించే అవకాశాన్ని తగ్గిస్తుంది.పైగా సము ద్రంపై ప్రయోగించినప్పుడు లోతులో నీరు నల్లగా ఉంటుందని, అందువల్ల ఆ రంగులో ఈ క్షిపణి కలిసిపోతుందని చైనా ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. నౌక విధ్వంసక క్షిపణుల ప్రధాన లక్ష్యం శత్రువుల రాడార్లకు చిక్కకుం డా ఉండటమే. అందుకోసమే దీనికి బ్లాక్ కోటింగ్ వేసినట్లు సమాచారం. 7,500 టన్నుల 052డీ టైప్ లేదా 12,000 టన్నుల 055 డిస్ట్రాయర్లను మోసుకెళ్లగలదు. ఇది సబ్‌సోనిక్ స్పీడ్‌తోప్రయాణించగ లదు. గతంలో ప్రయోగించిన వైజే-18ఏ క్షిపణి సగటున గంటకు 540 కిలోమీటర్ల వేగంతో వెళ్లగలదు. టార్గెట్ సమీపిం చిన తర్వాత మరింత వేగాన్ని పుంజుకుని గంటకు 966 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు.



# గ్రామాల నుంచి ఒలింపిక్స్ దాకా

**రాష్ట్రంలో క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యం**

**కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ అవగాహన ఒప్పందం**

**2036 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించేలా ప్రోత్సాహం**

**'ఎక్స్'లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, ఆగస్టు 26 :** రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి.. అంతర్జాతీయ స్థాయి శిక్షణతో వారిని ఒలింపిక్స్ వేదిక వరకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ.. దక్షిణ కొరియాలోని ప్రతిష్ఠాత్మక 'కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (కేఎన్ఎస్‌యూ)'తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం 'ఎక్స్' వేదికగా కీలక అంశాలను ఆయన పంచుకున్నారు. ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్ తదితర రంగాల్లో ఈ భాగస్వామ్యం దోహదపడుతుందన్నారు. తెలంగాణ క్రీడా ప్రతిభకు ప్రపంచస్థాయి శిక్షణ, క్రీడా విజ్ఞానం, అత్యుత్తమ శిక్షణ విధానాలను అనుసంధానించే వారధిగా ఈ భాగస్వామ్యం నిలుస్తుందన్నారు. అథ్లెట్ ట్రైనింగ్, స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్‌లో కేఎన్ఎస్‌యూ అనుభవాన్ని తెలంగాణ యువ క్రీడాకారులకు అందుబాటులోకి తీసు కురావాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత దక్షిణ కొరియా పర్యటన సందర్భంగా తాను, కేఎన్ఎస్‌యూ ఉన్నత ప్రతినిధి బృందంతో సమావేశమైన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. కేఎన్ఎస్‌యూ అధ్యక్షుడు మూన్ వోన్-జే సహా ఉన్నతస్థాయి ప్రతినిధులతో అప్పట్లో విస్తృత చర్చలు జరిపినట్లు తెలిపారు. ప్రతిపాదిత యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూ నివర్సిటీతో, కేఎన్ఎస్‌యూ భాగస్వామ్యంపై ఆ సందర్భంగా చర్చలు జరిగాయని, ఇప్పుడు అవి ఎంవోయూ రూపంలో కార్యరూపం దాల్చాయని వెల్లడించారు.ప్రపంచ క్రీడా రంగంలో కేఎన్ఎస్‌యూకు ఉన్న ప్రాధాన్యాన్ని పారిస్ ఒలింపిక్స్ ఫలితాలు చాటి చెబు తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా సాధిం చిన 32 పతకాల్లో 16 పతకాలు కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన క్రీడాకారులే సాధించారని తెలిపారు. అదే తరహా క్రీడా నైపుణ్యం, అత్యుత్తమ ప్రదర్శన సంస్కృతిని తెలంగాణలోనూ తీసుకురావాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ కీలక భాగస్వామ్యానికి కృషి చేసిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఆ శాఖ అధికారులు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రతినిధులను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. ప్రపంచ క్రీడా ప్రమాణాలను తెలంగాణ యువ క్రీడాకారులకు చేరువ చేసేందుకు ఈ ఒప్పందం కొత్త అవకాశాలను తెరుస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్ 2036 ఒలింపిక్స్ వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో తెలంగాణ కూడా అందుకు సిద్ధమవుతోందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన క్రీడా ఈవెంట్‌కు ఆతిథ్యమివ్వడమే కాకుండా.. భారత్‌కు గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యమన్నారు.యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (కేఎన్ఎస్‌యూ) మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా.. ఇరు విశ్వవిద్యాలయాలు క్రీడా విద్య, స్పోర్ట్స్ సైన్స్, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలు, అధ్యాపకుల అభివృద్ధి, విద్యార్థుల మార్పిడి, అత్యున్నత స్థాయి క్రీడాకారుల శిక్షణ, పనితీరు మెరుగుదల వంటి అంశాల్లో పరస్పరం సహకరించుకోనున్నాయి. ఒప్పందంలో భాగంగా అకడమిక్ కార్యక్రమాలు, పాఠ్య ప్రణాళికల అభివృద్ధి, నాణ్యతా ప్రమాణాల మెరుగుదల వంటి అంశాల్లో ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రొఫెషనల్ సిబ్బంది పరస్పర మార్పిడి ద్వారా అంతర్జాతీయ అనుభవాన్ని పంచుకునే అవకాశం కలుగుతుంది.అత్యున్నత స్థాయి క్రీడాకారుల పనితీరును మెరుగుపరచడంలో స్పోర్ట్స్ సైన్స్ కీలకంగా మారుతున్న నేపథ్యంలో ఈ శిక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. స్పోర్ట్స్ సైన్స్, కోచింగ్, అథ్లెట్ డెవలప్‌మెంట్, పనితీరు మెరుగుదల వంటి అంశాల్లో ఇరు విశ్వవిద్యాలయాలు తమ అనుభవం, నైపుణ్యాలను పరస్పరం పంచుకోనున్నాయి. కాన్ఫరెన్సులు, సెమినార్లు, శిక్షణా కార్యక్రమాలు, నిపుణుల పరస్పర సందర్శనలు, ఉత్తమ అంతర్జాతీయ విధానాల మార్పిడి ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఒప్పందంలో ఉద్దేశించారు. ఈ సహకారంలో హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ సమన్వయ సంస్థగా వ్యవహరించనున్నారు. ఇరు విశ్వవిద్యాలయాల మధ్య కమ్యూనికేషన్, సంస్థాగత సమన్వయానికి సహకరించడం మాత్రమే వారి పాత్ర. కాన్సులేట్‌పై ఎలాంటి చట్టపరమైన, ఆర్థిక, అకడమిక్ లేదా పరిపాలనా బాధ్యతలు ఉండవు. ఈ ఒప్పందం ఐదేళ్లపాటు అమల్లో ఉంటుంది. పరస్పర అంగీకారంతో దీనిని పునరుద్ధరించుకోవచ్చు లేదా సవరించుకోవచ్చు. ఏదైనా ఒక సంస్థ ఒప్పందాన్ని ముగించాలనుకుంటే ఆరు నెలల ముందస్తు లిఖితపూర్వక నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. కాగా, తెలంగాణలో క్రీడా విద్య, శిక్షణ, పరిశోధనకు అంతర్జాతీయ ప్రమాణాలను అనుసంధానించడంలో ఈ భాగస్వామ్యం కీలక అడుగుగా నిలిచే అవకాశం ఉంది. ముఖ్యంగా దక్షిణ కొరియా క్రీడా విద్య, శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్ రంగాల్లో సాధించిన అనుభవాన్ని తెలంగాణలోని క్రీడా విద్యార్థులు, కోచ్‌లు, పరిశోధకులు, క్రీడాకారులు అందిపుచ్చు కునేందుకు ఈ సహకారం ఉపయో గపడనుంది.యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యు కేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ( కేఎన్ఎస్‌యూ) మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా.. ఇరు విశ్వవిద్యాలయాలు క్రీడా విద్య, స్పోర్ట్స్ సైన్స్, పరిశోధన, సాంకేతిక ఆవిష్కర ణలు, అధ్యాపకుల అభివృద్ధి, విద్యార్థుల మార్పిడి, అత్యున్నత స్థాయి క్రీడాకారుల శిక్షణ, పనితీరు మెరుగుదల వంటి అంశాల్లో పరస్పరం సహకరించుకోనున్నాయి. ఒప్పం దంలో భాగంగా అకడమిక్ కార్యక్రమాలు, పాఠ్య ప్రణాళికల అభివృద్ధి, నాణ్యతా ప్రమా ణాల మెరుగుదల వంటి అంశాల్లో ఇరు సంస్థలు కలిసి పని చేయనున్నాయి.



## ప్రజా సేవయే భగవంతుని సేవ

**భజన మందిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**వాస్తవం : జగిత్యాల, ఆగస్టు 26**

ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని,ప్రజా సేవేయే భగవంతుని సేవగా భావిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.బుధవారం ధరూర్ క్యాంప్ శ్రీ కోదండ రామాలయంలో పది లక్షల టిటిడి నిధులతో నిర్మించిన భజన మందిరాన్ని జగిత్యాల ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు.మన ధర్మాన్ని సంస్కృతిని మనం కాపాడుకోవాలి ఇతర మతాలను గౌరవించాలని అన్నారు. ఆల యాల్లో వి ఐ పి లకే సేవలు కాకుండా సాధారణ భక్తులకు కూడా ఆల యాల్లో ప్రాధాన్యత కల్పించడం నిర్వహణ కమిటిల బాధ్యత అన్నారు. దైవారా ధన ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుంది అని ఎమ్మెల్యే అన్నారు. సర్వే జన సుఖినో భవంతు అనేది హిందూ ధర్మం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్,కమిషనర్ సత్య ప్రణవ్ ,డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య, కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు, కౌన్సిలర్ ప్ర శాంత్ రావు, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ , మాజీ మున్సిపల్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్,ఆలయ చైర్మెన్ హరీష్, కమిటి సభ్యులు ,మాజీ ఆలయ చైర్మె న్ నరేష్ , మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు, నాయకులు, భక్తులు, అధికారులు, తదితరులున్నారు.

**భూదాన్ భూముల సమగ్ర సర్వే చేసి**

# కబ్జాకోరుల భరతం పట్టండి

**సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ శంకర్ నాయక్**

**పటాన్చెరు, ఆగష్టు 26(వాస్తవం ):** తెలంగాణ రాష్ట్రంలో భూదాన భూములు కాపాడుటకు రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర సర్వే చేసి భూములను ఆక్రమించి అన్యాక్రాంతం చేస్తున్న కబ్జాకోరుల భరతం పట్టాలని,చట్టపరంగా కఠినంగా శిక్షించాలని సంగారెడ్డి జిల్లా సర్వోదయ మండల్ జిల్లా సమావేశం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉప్పరి రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్వోదయ మండల రాష్ట్ర అధ్యక్షులు ఆర్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. వినో బాబావే పేద ప్రజల కోసం 14 సంవత్సరాలు దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసి దానంగా స్వీకరించిన భూదాన భూములను పేద ప్రజలకు చెందకుండా ఆయన ఆశయాలను నీరుగారిస్తున్నారు. లక్షల కోట్ల విలువైన భూములను భూ బకాసురులు ఆక్రమిస్తున్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు భూదాన భూముల విషయంలో వెంటనే స్పందించి తగిన చర్యలు తీసు కోవాలని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిగా దానంగా స్వీకరించిన చరిత్ర ఈ రాష్ట్రానికి ఉందని అటువంటి రాష్ట్రంలో ఈ విధంగా జరగడం దారుణమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.గిరిప్రసాద్ మాట్లాడుతూ అన్ని జిల్లాలలో సర్వోదయ మండల్ కమిటీలు ఏర్పాటు చేసి వినోద్ బాబాయ్ ఒక



రక్త బొట్టు చిందకుండా లక్షల ఎకరాలు సేకరించి దాన్ని కాపాడుటకు వినోబాభావే నామిని అయిన సర్వ సేవా సంఘం సలహాతో భూదాన్ యజ్ఞ బోర్డ్ ఏర్పాటు చేయాలని ఉన్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అనంతరం సంగారెడ్డి జిల్లా సర్వోదయ మండల్ జిల్లా కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా ఎన్ రాజు ముదిరాజ్, జిల్లా ప్రతినిధిగా డాక్టర్ కిషన్, జిల్లా కార్యదర్శిగా ఎస్.కె గంగారం, జిల్లా ఉపాధ్యక్షులుగా గోపాల్, ఎం భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శిగా చందా శ్రీనివాస్,పోల్లూరు శంకర్ గౌరవ అధ్యక్షులుగా అన్వర్ పటేల్, ఉప్పరి రవీందర్,ఏకగ్రీవంగా సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ శంకర్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైగిరి ప్రసాద్ ,రంగారెడ్డి జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు నాగ జ్యోతి ,సమక్షంలో ఈ కమిటీని ఎన్నిక చేయడం జరిగింది.


మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్టుల సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION

మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110


## కోవిడ్ సమయంలో తొలగించిన సింగరేణి ఆసుపత్రి సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

**వాస్తవం, గోదావరిఖని, ఆగస్ట్ 26:** సింగరేణి రామగుండం రీజియన్‌లో కంపెనీ ఆసుపత్రులలో కోవిడ్ సమయంలో సేవలు అందించి తొలగించబడిన ఏఎన్ఎం, జీఎన్ఎం, స్టాఫ్ నర్సులు, ఆయాస్, వార్డు బాయ్స్‌కీ తిరిగి హాస్పిటల్‌లో అవకాశం ఇవ్వాలని కోరుతూ తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం పక్షాన ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దేల శ్రీనివాస్ గోదావరిఖని సింగరేణి ఆసుపత్రి ఏసిఎంఓకు బుధవారం వినతీ పత్రం అందించారు. కోవిడ్ మహమ్మారి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న భయంకరమైన సమయంలో సింగరేణి కార్మికుల కుటుంబాలను, ప్రజలను కాపాడే బాధ్యతతో కాంట్రాక్టు పద్ధతిన అత్యవసరంగా ఏఎన్ఎంలుగా, జీఎన్ఎం స్టాఫ్ నర్సులుగా, వార్డు బాయ్స్‌గా మా సేవలను అందించడం జరిగిందని వినతిలో పేర్కొన్నారు. అతి తక్కువ వేతనాలతో, 24 గంటలు (24/7) నిరంతరం మాస్కులు, పీపీఈ కిట్లు ధరించి సింగరేణి పర్మినెంట్ కార్మికులకు, వారి కుటుంబాలకు, అధికారులకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించామని వివరించారు. కోవిడ్ తగ్గుముఖం పట్టడంతో ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సేవలు చేస్తున్న మా అందరినీ తొలగించడం జరిగిందని, దీనిపై తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. అప్పట్లో స్పందించిన జి.ఎం. నారాయణ, ఏసీఎంవో మంత శ్రీనివాస్, సిఎండి బలరాం మా సేవలను కొనియాడారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా చేసి అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. అప్పుడు కొంతమందికి మాత్రమే అవకాశం కల్పించి, మిగతా అన్ని ఏరియాలలో త్వరలోనే మళ్లీ అవకాశం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్జీ-1 ఏరియా హాస్పిటల్‌కు ఇతర ఏరియాల నుండి కూడా పేషెంట్లు, రిఫరల్ కేసులు అధిక సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో హాస్పిటల్‌లో స్టాఫ్ తక్కువగా ఉండటం వలన రోగులకు తగిన సేవలు అందించడంలో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుని పేర్కొన్నారు. కాబట్టి, కార్మికుల కొరతను దృష్టిలో ఉంచుకుని, హాస్పిటల్ సేవలను మెరుగుపరచడానికి, ఇంతకుముందు కోవిడ్ సమయంలో సేవలు అందించి తొలగించబడిన వారందరికీ మళ్లీ అవకాశం కల్పించాలని వినతీలో కోరారు. ప్రస్తుతం హాస్పిటల్‌లో రొటేషన్ పద్ధతిలో పని చేస్తున్న వారికి, తొలగించబడిన సిబ్బందికి ప్రాధాన్యతను ఇచ్చి రెగ్యులర్ అవకాశం కల్పించి ఆదుకోవాల్సిందిగా తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం తరుపున విన్నవించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో స్టాఫ్ నర్స్ ప్రణయ, శ్రవణ్యా,రమ్య, జ్యోతి తదితరులు ఉన్నారు.




Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Editor : MANASANI KRISHNA REDDY

# గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్



వాస్తవం : సిరిసిల్ల

గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనాలు రూ.26 వేల రూపాయలు అందించి ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, హెల్త్ కార్డులు అందించి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ప్రతి నెల ఒకటో తేదీన కార్మికుల బ్యాంకు ఖాతాలలో జీతాలు జమ చేయాలని, 60 సంవత్సరాలు పైబడిన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను పనిలో పెట్టుకోవాలని తదితర డిమాండ్ లతో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం సిరిసిల్ల పట్టణంలో సిఐటియు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ,వర్కర్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి సమస్యలపై అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ , యూనియన్ జిల్లా అధ్యక్షులు బూర శ్రీనివాస్ లు మాట్లాడుతూ..... గ్రామాలను పచ్చదనం, పరిశుభ్రంగా ఉంచడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ఎండనక, వాననక, చలనక అహర్నిశలు కష్టపడి పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.జిల్లాలో కూడా స్థానిక అధికారులు,పాలకవర్గాలు కార్మికులనుతొలగిస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారని,బడ్జెట్ లేదని సాకుతో కొన్ని గ్రామాలలో నెలల తరబడి కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని స్థానిక సమస్యలపై జిల్లా అధికారులను కలిసిన సమస్యలను పరిష్కరించడం లేదన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సంబంధిత అధికారులు , జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే కార్మికులందరు నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కోశాధికారి అన్నల్ దాస్ గణేష్, యూనియన్ జిల్లా కార్యదర్శి మల్యాల నర్సయ్య , యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు లోకిని శ్రీనివాస్, కంసాని రవీందర్, నారపురం నర్సయ్య, మహేష్, శేఖర్, అనిల్, కాంతయ్య, లక్ష్మి, పద్మ, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# 1/70 చట్టం జోలికొస్తే ఖబర్దార్



## టి ఏ జి ఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య

వాస్తవం : చర్ల

చర్ల మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం 9వ మండల మహాసభ జరిగింది. వరదల వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో 1/70 చట్టాన్ని సవరించాలని వేసిన పిటిషన్ ను కొట్టివేయాలని, జీవో నెం.3 ను ఆర్డినెన్స్ ద్వారా పునరుద్ధరించాలని, బ్యాక్ లాగ్ పోస్టులను ఆదివాసీ లతో భర్తీ చేసి స్పెషల్ డీఎస్సీ నిర్వహించాలని, పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.చర్లలోని ఆదివాసి గ్రామాలకు రోడ్లు, విద్యుత్ కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కారం నరేష్, రైతు సంఘం నాయకులు మచ్చా రామారావు, బందెల చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతకు ప్రతీకగా మనోహరాబాద్‌లో మిలాద్ వేడుకలు



వాస్తవం : మనోహరాబాద్

ఈద్ మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా మనోహరాబాద్ మండల కేంద్రంలో బుధవారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మనోహరాబాద్ మసీదు నుంచి ప్రధాన రహదారుల మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో పలువురు ముస్లిం సోదరులు ఉత్సాహంగా పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మసీదు ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మైనారిటీ మండల అధ్యక్షులు జావిద్ పాషా,అజీజ్ ఖాన్,రఫీక్, సర్ఫుద్దీన్,మహమ్మద్ బేగ్,సమద్,సమియొద్దీన్,రజాక్,ఉస్మాన్,రహీం,లైక్,ముబారక్,మోయిన్,మన్సూర్,తౌఫిక్,అన్వర్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.అందరి సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.మిలాద్-ఉన్-నబీ వేడుకలు మనోహరాబాద్‌లో మత సామరస్యం,సోదరభావం,ఐక్యతకు ప్రతీకగా నిలిచాయని పలువురు పేర్కొన్నారు..

# విద్యార్థుల అవకాశాలను అందిపుచ్చుకోవాలి

## కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి

## తేగడ సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ



వాస్తవం : చర్ల

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని చర్ల మండలం తేగడ గ్రామ పంచాయతీ సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ అన్నారు.తేగడ గ్రామానికి చెందిన పొన్నపు సంతోష్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం పాకాలపాటి సత్యనారాయణ రాజు మిత్ర బృందం చర్లలోని వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం / శబరి బాలికల విద్యార్థి నిలయం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ మురళీకృష్ణ మాట్లాడారు. మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యార్థి నిలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.విద్యతోనే మానవజాతి మనుగడ ముడిపడి ఉందని, కుటుంబంలో ఒక్కరు చదువుకొని జీవితంలో స్థిరపడితే ఆ కుటుంబం మొత్తం స్థిరపడుతుందని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని, సంస్థ ఆశయాలకు అనుగుణంగా చదువులపై దృష్టి సారించి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వనవాసి జిల్లా సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, కొమరం భీం సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, తేగడ ఉప సర్పంచ్ రాంప్రసాద్, పాకాలపాటి సత్యనారాయణ రాజు, మద్ది లక్ష్మీ నరసింహారెడ్డి, యాసం వెంకటేశ్వర్లు, అంబోజి సతీష్, రామకృష్ణ, మామిడి రాజు, నిలయ ప్రముఖ్ లు వరలక్ష్మి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో మార్గం సుగమం

## పొలానికి దారి సమస్యపై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఈ నెల 3 న ఫిర్యాదు

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సమస్యకు పరిష్కారం

## దాదాపు 25 ఏండ్ల తరువాత పొలంలో నాట్లు

## తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల రైతు హర్షం



వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్న దారి సమస్యకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి మార్గం చూపింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ప్రజావాణిలో ఈనెల 3 న ఇచ్చిన దరఖాస్తును వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించగా, ఎన్నో ఏండ్లుగా చూస్తున్న సమస్యకు మార్గం సుగమం అయింది. ఏండ్ల తరబడిగా బీడుగా ఉన్న భూమిలో ఇప్పుడు వరినాట్లు పడి పచ్చదనం.. ఆ కుటుంబంలో సంతోషం నింపుతున్నది. ప్రజావాణిలో తమ సమస్యకు పరిష్కారం లభించడంతో ఆ రైతు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.దశాబ్దాలుగా ఇబ్బందులు..జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సందిరి రాజుకు సర్వే నెంబర్ 173లో 2 ఎకరాల 20 గుంటల భూమి ఉంది. దాని వద్దకు వెళ్లేందుకు సరైన దారి లేక దాదాపు 25 ఏండ్లుగా ఇబ్బంది పడుతున్నారు. తన భూమిని బీడుగానే పెడుతున్నారు. తన ఇబ్బందిపై ఈ నెల 3 న సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో రాజు కుటుంబ సభ్యులు వచ్చి... జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన సమస్యను పరిష్కరించాలని తంగళ్ళపల్లి రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.నెరవేరిన కల.. నాట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా తంగళ్ళపల్లి మండల రెవెన్యూ అధికారులు జిల్లెల్ల గ్రామానికి చేరుకొని సందిరి రాజు తన పొలం వద్దకు చేరుకునేందుకు దారిని ఇప్పించారు. తన దారి సమస్యకు పరిష్కారం దొరకడంతో రాజు తన పొలాన్ని దున్ని సంతోషంగా వరి నాట్లు వేశారు. దాదాపు 25 ఏండ్లుగా పడుతున్న ఇబ్బందిని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిష్కరించారని హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కు ఆ రైతు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 22ఏ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి

## అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి డిమాండ్
## ఈ నెల 29న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపు



వాస్తవం : అమీన్ పూర్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 22ఏ నిషేధిత భూముల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తీవ్రంగా డిమాండ్ చేశారు. అమీన్‌పూర్ పరిధిలోని 75 శాతం కాలనీవాసులపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 29న తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని ప్రజలకు, బాధితులకు ఆయన పిలుపునిచ్చారు. మాజీ మంత్రి హరీష్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిల ముఖ్య నాయకత్వంలో ఈ పోరాటం జరుగుతుందని పాండురంగారెడ్డి తెలిపారు. అమీన్‌పూర్‌లో మొదట్లో హెచ్ఎండీఏ అనుమతులు పొందిన లేఅవుట్లను కూడా నిషేధిత జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజస మని ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రా పేరుతో ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తుండగా, ఇప్పుడు 22ఏ పేరుతో సామాన్య, పేద ప్రజల ఉసురు తీయడం సరికాదన్నారు. అమీన్‌పూర్ పరిధిలో సుమారు 200 పైచిలుకు సర్వే నంబర్లలో ఉన్న 600 ఎకరాలకు పైగా భూమిని నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. నారాయణరావు లేఅవుట్‌లోని 40 నుండి 50 సర్వే నంబర్లకు సంబంధించి ఉమ్మడి సమైక్య రాష్ట్రంలో ఉన్న కేసులను ఇప్పుడు సాకుగా చూపడం తగదన్నారు. సర్వే నంబర్ 157లోని చక్రపురి కాలనీలో ఇద్దరు రైతుల మధ్య కేవలం 2 ఎకరాల వివాదం ఉంటే, మొత్తం 12 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టడం ప్రభుత్వ అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు. గతంలో స్వాతంత్ర్య సమరయోధులకు కేటాయించిన భూములను కూడా ప్రొహిబిటెడ్ జాబితాలో పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే బాధిత కాలనీవాసులు తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్ రావును కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారని, బీఆర్ఎస్ పార్టీ వారికి పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. స్థానిక తహసీల్దార్ పరిశీలిస్తామని చెబుతున్నప్పటికీ, ప్రభుత్వం దిగి రాకపోతే కలెక్టరేట్‌ను ముట్టడించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో ఈ 22ఏ జీవోను ఎత్తివేసేంత వరకు బీఆర్ఎస్ పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. బాధిత ప్లాట్ల యజమానులకు అండగా నిలిచేందుకు, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 29న స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో బీరంగూడ, కిష్టారెడ్డిపేట్, ఐలాపూర్ తండా, పటేల్‌గూడ, అమీన్‌పూర్ పరిసర కాలనీల ప్రజలకు అందుబాటులో ఉండేలా నవ్య సర్కిల్ వద్ద భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాండురంగారెడ్డి ప్రకటించారు. ఈ ధర్నాకు మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అమీన్‌పూర్ జెహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీల వాసులు, సిటిజన్లు, బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ మాజీ కౌన్సిలర్ల బాశెట్టి కృష్ణ, పటోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి, బిజిలి రాజు, గోపాల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనుస్, అమీన్ పూర్ మాజీ సర్పంచ్ మంజుల చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్ రావు, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, యువ నాయకులు రుశ్వంత్ రెడ్డి, శ్రీను, వివిధ కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంద మత్స్యశాఖ నూతన కమిటీకి ఘన సన్మానం



వాస్తవం : వర్ధన్నపేట

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ మత్స్యశాఖ నూతన కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అడుప రాజు ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. మత్స్యశాఖ నూతన కమిటీ అధ్యక్షుడిగా గుర్రపు ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడిగా కుమ్మం రాములు, కార్యదర్శిగా కొండ ఉపేందర్ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా సంకరి ప్రశాంత్, మట్టపల్లి సురేష్, చెవ్వినబోయిన యాకయ్య, బుస్స ఎల్లస్వామి, ముద్రబోయిన సాంబరాజు, పిట్టల శివ, అనుమాస ప్రేమ్ ప్రసాద్ కొనసాగనున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కొండేటి సత్యం, సంకరి బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రవణ్, జోగుల సంపత్, మహంతు అనిల్, హరీష్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మత్స్యశాఖ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ ఎస్ఐకి సన్మానం



వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి ని బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ రెడ్డి సంఘం ప్రెసిడెంట్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరెడ్ల రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నాగి రెడ్డి, పట్టణ సంయుక్త కార్యదర్శి దొంతి నారాయణరెడ్డి, పట్టణ క్యాషియర్ బుచ్చిరెడ్డి, రూరల్ క్యాషియర్ ఊట్నూర్ సురేందర్ రెడ్డి, వట్టెంల మాజీ అధ్యక్షులు ఏంరెడ్డి నరసింహా రెడ్డి, సనుగుల కనుకయ్య, కళ్ళెపెల్లి లక్ష్మీపతి, రామస్వామి, పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ థెరిసా జయంతి



వాస్తవం : వేములవాడ

విశ్వమాత, శాంతి దూత, భారతరత్న, మానవతా మూర్తి మదర్ థెరిసా 116 వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ...పేదల పాలిట పెన్నిధి, అభాగ్యుల పాలిట ఆశాజ్యోతి, దీనజనులకు దయామయి, అందరికీ అమ్మ, కష్టాలలో ఉన్న వారికి కరుణామూర్తి, కలత పడిన వారి పాలిట కన్నతల్లి, సర్వజనులకు సేవామూర్తి ఆమె మదర్ తెరిసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవస్థానం అభివృద్ధి చేయాలని కోరిన చైర్మన్ తుమ్మల



వాస్తవం : వలిగొండ

మండల కేంద్రంలో వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరిలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ సామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని తన నివాసంలో వేద పండితుల తో ఆశీర్వదించి పూల మాలలతో సత్కరించినారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటయ్య ధర్మకర్తలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి నిధులు కేటాయించాలని కోరారు.

# జైపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన మంచిర్యాల డిసిపి



వాస్తవం : జైపూర్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ పరిశీలించారు. స్టేషన్ కు చేరుకున్న ఆయనకు ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, ఎస్ఐ భూమేష్ స్వాగతం పలికారు. డిసిపి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీజ్ చేసిన వాహనాలు, రిసెప్షన్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్ ఆన్ లైన్ నమోదు ప్రక్రియను డిసిపి తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు, నేర చరిత్ర రికార్డులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలను సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలని, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని, రహదారి భద్రతపై, శిరస్త్రాణం, సీటు బెల్టు ధరించడంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు.

# గోశాలను సందర్శించిన ఆది శ్రీనివాస్

## కోడెల సంరక్షణ పై అధికారులకు పలు సూచనలు

వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం కోడెలకు పట్టణంలోని తిప్పాపూర్ శివారులోని గోశాలలో కోడెల మృతి పట్ల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. కోడెల సంరక్షణపై పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో 40 ఎకరాల్లో ఆధునిక గోశాల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని,త్వరలోనే గోశాల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని,కోడెల సంరక్షణ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం తేలితే చర్యలు తప్పవని,భక్తుల విశ్వాసాన్ని మరింత పెంచేలా కోడెల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తప్పవని,గోశాలకు వచ్చే కోడెలను తప్పనిసరిగా క్వారంటైన్‌లో ఉంచాలని ఆదేశించారు.స్వామివారికి భక్తులు పాలు మరిచిన కోడెలను సమర్పించాలని విజ్ఞప్తి. గోశాలలో ఐదు కోడెలు మృతి చెందడం విచారకరమని,భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని,ఆలయ అధికారులు సేవా దృక్పథం తో పని చేయాలని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని,పరిమితికి మించిన కోడెలను వెంటవెంటనే రైతులకు ఉచితంగా ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని,గోశాలలో వెటర్నరీ డాక్టర్ పర్యవేక్షణలో ప్రతిరోజు కోడెలకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సిబ్బంది, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్ లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# మనోహరాబాద్‌లో ముమ్మరంగా టీకాల కార్యక్రమం



వాస్తవం : మనోహరాబాద్

ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా మనోహరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు,గర్భిణులకు అవసరమైన టీకాలను ఆరోగ్య సిబ్బంది అందజేశారు.టీకాలు వేయించుకోవడం వల్లవివిధ వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వివరించారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు నిర్ణీత సమయంలో అన్ని టీకాలు వేయించాలని సూచించారు.ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచుతూ, వ్యాధుల నివారణే ప్రధాన లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు ఆరోగ్యసిబ్బంది తెలిపారు.స్థానికులుటీకాల కార్యక్రమాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీ భీమేశ్వర ఆలయం వద్ద భక్తులకు, అన్నార్తులకు అన్నదానం

## అన్నదాతా సుఖీభవ

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాస్తవం : వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1964 వ రోజుగా బుధవారం వేములవాడలోని శ్రీ భీమేశ్వర ఆలయం వద్ద 250 మంది పేదలకు, అన్నార్తులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అంపోజ్వలం సుందర్ రాజు జ్ఞాపకార్థం వీరి కుటుంబ సభ్యులు, జోగినిపల్లి దేవేందర్ రావు వర్ధంతి సందర్భంగా వీరి కుమారుడు జోగినిపల్లి వెంకట రాజేశ్వర రావు, కుటుంబ సభ్యులు, పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో వట్టెంల వాస్తవ్యులు యామ దేవరాజు- సమత దంపతులు,



సిరిసిల్ల వాస్తవ్యులు శిరీష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పొదలకూరు చంద్రశేఖర్ రావు, రిటైర్డ్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ లీలా శిరీష గైనకాలజిస్ట్ దంపతులు, శాశ్వత అన్నదాతల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. పుట్టినరోజు పెళ్ళిరోజు, ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలనుకునే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, ట్రస్ట్ నంబరు 9246939388 కు సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మధు మహేష్, పొలాస రాజేందర్, పసుల శ్రీధర్, మధు కవిత, గొట్టం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

## ఇటీవల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు

## పాఠశాలలో డ్రైనేజీ సమస్యను అతి త్వరలోనే బాగు చేస్తామని హామీ ఇచ్చారు

వాస్తవం : మద్దూరు

మద్దూరు మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఇటీవల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఆయన పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాలలోని డ్రైనేజీ సమస్య, పారిశుద్ధ్య పరిస్థితులు, తాగునీటి సమస్య, కోతుల బెడద తదితర అంశాలపై పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మద్దూరు గ్రామ సర్పంచ్ దామర మల్లేశం, ఉపసర్పంచ్ షకీల్ అహ్మద్ తో పాఠశాల సమస్యలపై చర్చించారు. పాఠశాల ఆవరణలో డ్రైనేజీ సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని గ్రామ సర్పంచ్‌కు సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలలో కోతుల సమస్య తీవ్రంగా ఉందని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా కోతుల బెడదను నివారించేందుకు మద్దూరు ఉపసర్పంచ్ షకీల్ అహ్మద్ రూ.40 వేల వ్యయంతో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థుల భద్రత కోసం ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు.పాఠశాలలో తాగునీటి కోసం వాటర్ ట్యాంక్ అవసరమని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, విద్యార్థులకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని, అవసరమైన వాటర్ ట్యాంక్‌ను తన సొంత నిధులతో ఏర్పాటు చేసి ఇస్తానని హామీ ఇచ్చారు. 15 రోజుల్లో మళ్లీ పాఠశాల సందర్శన పాఠశాలలో గుర్తించిన సమస్యల పరిష్కారంపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. తాను మరోసారి 15 రోజుల తర్వాత పాఠశాలను సందర్శించి అప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని పరిశీలిస్తానని చెప్పారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బందికి సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలిఇటీవల ఫుడ్ పాయిజన్ ఘటన నేపథ్యంలో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని, భోజనం తయారీలో ఉపయోగించే కూరగాయలు, ఇతర పదార్థాలు నాణ్యమైనవిగా ఉండేలా చూడాలని అన్నారు.ప్రత్యేకంగా వర్షాకాలంలో జ్వరం, డయేరియా, కలరా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పాఠశాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా చూడటంతో పాటు, భోజనం తయారు చేసే ప్రదేశం, వంట సామగ్రి, పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, వారికి నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాఠశాలలో నెలకొన్న ఇతర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మద్దూరు,దూళ్మిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్,మంద యాదగిరి మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు శనిగరం సత్యనారాయణ,వివిధ గ్రామాల సర్పంచ్ లు కాసర్ల రేణుక కనకరాజు,కొమురె రామస్వామి, మండల నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# మదర్ థెరిసా సేవారత్న పురస్కారాల ప్రదానం

## ఫ్రెండ్స్ వెల్ఫేర్

వాస్తవం : శేర్లింగంపల్లి

అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం (26.8.2026) మాదాపూర్ లోని స్వాతి హైస్కూల్‌లో నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షత వహించారు. ముందుగా మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి, క్రొవ్వొత్తులు వెలిగించి ఘనంగా అంజలి ఘటించారు.?కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్‌సీయూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, గౌరవ అతిథిగా రాగం మల్లికార్జున యాదవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ , మదర్ థెరిసా జీవితంలోని పలు అరుదైన, స్ఫూర్తిదాయకమైన కోణాలను ఆవిష్కరించి, ఆమె సేవకు ప్రతిరూపంగా వ్యాఖ్యానించారు.మదర్ థెరిస్సా తన జీవితాన్ని పేదలు, అనాథలు, రోగుల సేవ కోసం అంకితం చేసిన ఒక గొప్ప మానవతావాది అని ఆయన వివరించారు "మానవ సేవే మాధవ సేవ" అనే సూత్రాన్ని నమ్మి, సమాజంలో అట్టడుగున ఉన్న వారి కోసం ఆమె ఎనలేని కృషి చేశారని చెప్పారు. 1950లో కేవలం 13 మంది సభ్యులతో, సాధారణ నీలం అంచు తెల్లటి చీరతో 'మిషనరీస్ ఆఫ్ చారిటీ'ని స్థాపించి, దాన్ని వందలాది దేశాలకు విస్తరించిన ఆమె ప్రయాణం అనన్యసామాన్యమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా మరణశయ్యపై ఉన్న అనాథలు, పేదలు రోడ్ల పక్కన దిక్కులేకుండా చనిపోకూడదనే ఉద్దేశ్యంతో కాళీఘాట్ లో ఆమె స్థాపించిన 'నిర్మల్ హృదయ్', అలాగే అనాథ పిల్లల కోసం ఏర్పాటు చేసిన 'శిశు భవన్' లాంటి సంస్థలు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనాలు" అని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మదర్ థెరిస్సా సేవలను గుర్తు చేశారు. సభాధ్యక్షత వహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రా



మస్వామి యాదవ్ మాట్లాడుతూ 'సమాజంలో మానవసేవే మాధవసేవగా భావించి వివిధ రంగాల్లో అంకితభావంతో పనిచేస్తున్న వారికి 'సేవారత్న' పురస్కారాలు అందిస్తున్నామని చెప్పారు. మదర్ థెరిస్సా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె స్థాపించిన సంస్థల ద్వారా దయ, కరుణ, సేవాభావం నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని స్వాతి హైస్కూల్ ప్రిన్సిపాల్ చంద్రిక పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశేషమైన సేవలందించిన కింది సేవామూర్తులకు అతిథుల చేతుల మీదుగా సేవారత్న అవార్డులను (దుశ్శాలువ, జ్ఞాపిక, పగిడి, తాంబూలంతో) సత్కరించి ప్రదానం చేశారు. ?శ్రీమతి ఎం. అరుణ, శ్రీ ఎం. వెంకటరావు, ?డాక్టర్ కె. అరుణశ్రీ, ?డాక్టర్ రాజ్ కుమార్ లట్టుపల్లి (జాయ్ ఫౌండేషన్) ?శ్రీ జి.ఎస్.డి. గుప్తా (షిరిడీ సాయిబాబా అసోసియేషన్, రిటైర్డ్ బీహెచ్ఈఎల్ ఏజీఎం) లకు పురస్కారాలను అందించారు.తమకు తగిన గుర్తింపు లభించడం పట్ల పురస్కార గ్రహీతలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ ప్రోత్సాహంతో మరింత మందికి స్ఫూర్తినిచ్చేలా పనిచేస్తామని కృతజ్ఞతలు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో స్వాతి హైస్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి చంద్రిక,కొత్తపల్లి కోటేశ్వరరావు, డా. రామన్న, డి.వి.కె.రావు, సుబ్బారావు, వాణీ సాంబశివరావు, విష్ణు ప్రసాద్, పాలం శీను, శివరాం రెడ్డి, బాలన్న, డా.సాంబశివరావు, తెలుగు శాంతి కుమార్, డా.లతాగుప్త, సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల దుకాణమా బస్ స్టాపా? : ప్రయాణీకులు

వాస్తవం : జూబ్లీహిల్స్

బస్టాప్ అంటే ప్రయాణికులు సజావుగా తిరిగే ప్రాంతం. అటువంటి ప్రాంతాన్ని ఒక దుకాణదారుడు ఏకంగా ఆక్రమించి కూరగాయల షాపు నిర్వహిస్తున్నాడు. వివరాల్లోకెళ్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్పేట్ డివిజన్ రాధే నగర్ (జేఆర్ సి కన్వెన్షన్ హాల్) ఎదురుగా ఉన్న బస్ స్టాప్ లో ప్రయాణికులకు ఇబ్బందికరంగా బస్టాప్ రైలింగ్ ఉన్న ప్రదేశంలో కూరగాయల వ్యాపారం నిర్వహించుకుంటూ మొత్తం బ్లాక్ చేసి ప్రయాణికులకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ వాస్తవం రిపోర్టర్ ద్వారా విన్నవించే విషయం ఏమిటంటే సంబంధిత జిహెచ్ఎంసి అ



ధికారులు ఈ బస్ స్టాప్ లో ఉన్న కూరగాయల దుకాణాన్ని తొలగించి, ప్రయాణికులకు అసౌకర్యం కల్పించకుండా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# కిష్టాపూర్‌లో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

వాస్తవం : జైపూర్

జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు, మంచిర్యాల జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ ఎన్నిక జరిగింది.జైపూర్ మండల ఇన్చార్జి గిరిరాల మల్లేష్ మాదిగ, ఎల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి సుందిళ్ల మల్లేష్, మండల కో ఇన్చార్జి తోకల మహేష్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు.నూతన కమిటీలో అధ్యక్షుడిగా సుందిళ్ల వంశీ, ఉపాధ్యక్షుడిగా పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా సుందిళ్ల చందు, ప్రచార కార్యదర్శిగా సుందిళ్ల దాసు, కార్యదర్శిగా సుందిళ్ల లింగయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సుందిళ్ల సురేష్, సుందిళ్ల నరేష్, సుందిళ్ల సంపత్, సుందిళ్ల చిన్న లింగయ్య, సుందిళ్ల రాజయ్య, సుందిళ్ల చిన్న రాజయ్య, ఎన్ రెడ్డి నారాయణ తదితరులు ఎన్నికయ్యారు.ఈ నెల 27న



బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జైపూర్ మండల కేంద్రంలో నూతన మండల కమిటీ ఎన్నిక జరగనుంది. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా రానున్నారు. జైపూర్ లోని గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

# నేతకాని హక్కుల పోరాట సమితి మంచిర్యాల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోటపల్లి మండల్ ఆల్గామకు కుమ్మరి సంతోష్

వాస్తవం : చెన్నూర్ ఆర్సి



నేతకాని హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా కోటపల్లి మండలం అలగామ గ్రామానికి చెందిన కుమ్మరి సంతోష్ ను ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాం నరేష్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కుమ్మరి సంతోష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇట్టి పదవి బాధ్యతలు ఇచ్చినటువంటి రాష్ట్ర అధ్యక్షులు జనగాం నరేష్ కి కృతజ్ఞతలు తెలుపుతూ నేను నేతకాని సమాజం కోసం వారి యొక్క అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# బైరాన్ పల్లి అమరవీరులకు నివాళులు అర్పించనున్న బిజెపి శ్రేణులు



వాస్తవం : మద్దూరు

తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన బైరాన్‌పల్లి అమరవీరులకు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు దూళ్మిట్ట మండల బీజేపీ అధ్యక్షుడు కొడం యాదగిరి ఆధ్వర్యంలో నివాళుల కార్యక్రమం నిర్వహించనున్నారు. బైరాన్‌పల్లి అమరవీరుల స్మారక స్థలంలో పుష్పాంజలి ఘటించి వారి త్యాగాలను స్మరించుకోనున్నారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీలు బూర నర్సయ్య గౌడ్, నల్లా శ్రీనివర్ధన్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు సౌడ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొననున్నారు. దూళ్మిట్ట, మద్దూరు మండలాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొడం యాదగిరి పిలుపునిచ్చారు.

# ప్రతి అన్నం మెతుకుపై ఎవరికి చెందిన రాసిపెట్టి ఉంటుంది



## మై వేములవాడ అన్నదాన సేవా ట్రస్ట్

వాస్తవం : వేములవాడ

ఒక పూట కూడా తిండి దొరకని నిరుపేదలు మన పరిసరాల్లో చాలా మంది ఉన్నారు. అన్నం పారవేయకండి పేదలకు పంచిపెడదామనే సదుద్దేశ్యంతో బుధవారం ఒక ఫంక్షన్ లో మిగిలిన ఆహార పదార్థాలను తీసుకొని వచ్చి బుడగ జంగాల కాలనీ నందు నిరుపేదలకు సాయంత్రం ఆహారం పంపిణీ చేయడం జరిగిందని,మీ ఇంట్లో గానీ, మీ ఫంక్షన్‌లో గాని ఏదైనా కార్యక్రమం జరిగి ఆహార పదార్థాలు మిగిలితే మై వేములవాడ అన్నదాన సేవా ట్రస్ట్ వారికి సమాచారం అందించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు.

# ఎకేఎఫ్ఐ రిఫరీ పరీక్షల్లో పెద్దపల్లి జిల్లాకు చెందిన ముగ్గురి సత్తా




వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి
అమేచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎకేఎఫ్ఐ) ఆధ్వర్యంలో తెలంగాణలో జూన్ 8, 11 తేదీల్లో నిర్వహించిన ఎకేఎఫ్ఐ రిఫరీ కోర్స్ ఎగ్జామినేషన్--2026 లో పెద్దపల్లి జిల్లాకు చెందిన ముగ్గురు అర్హత సాధించారు. పరీక్షల్లో 8 ఇన్ ఇంక్లైన్ కాలనీకి చెందిన పిఈటి కె. తిరుమల, పీడీ కోతి రెడ్డి రాజేందర్ రెడ్డి, పీడీ వి. హరికృష్ణ విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు. ఎకేఎఫ్ఐ విడుదల చేసిన ఉత్తీర్ణుల జాబితాలో వీరి పేర్లు చోటు దక్కించుకున్నాయి.జిల్లా నుంచి ముగ్గురు కబడ్డీ రంగానికి చెందిన వారు ప్రతిష్టాత్మకమైన ఎకేఎఫ్ఐ రిఫరీ పరీక్షల్లో అర్హత సాధించడం పట్ల క్రీడాభిమానులు, కబడ్డీ క్రీడాకారులు, సహచరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వారిని అభినందిస్తూ, కబడ్డీ రంగంలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

# నర్సింగాపూర్ శ్రీ నరసింహ స్వామి ఆలయ పూర్వ వైభవానికి చర్యలు

## దారి చూపించిన గ్రామస్తులు



వాస్తవం : చందుర్తి
చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని పోచమ్మ గుట్ట లోని శ్రీ నరసింహస్వామి ఆలయం పూర్వ వైభవానికి చర్యలు చేపట్టారు. గుట్టలోని చెట్లు పెరగడంతో శ్రీ నరసింహస్వామి దేవాలయానికి వెళ్లే పరిస్థితి లేదు.దాంతో గ్రామస్తులు శ్రీ నరసింహ స్వామి దర్శనం కోసం దారి చూపించారు. జెసిబి ట్రాక్టర్లతో చెట్లను తొలగించి వాటర్ ట్యాంకర్ లతో శుభ్రపరిచి పూజలకు పూనుకున్నారు. చందుర్తి ఉమ్మడి మండలంలోని రుద్రంగి శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. తాతముత్తతలు నర్సింగాపూర్ శ్రీ నరసింహ స్వామికి శ్రావణమాసంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించడం జరిగేది. నర్సింగాపూర్ శ్రీ నరసింహ స్వామికి నిత్య పూజలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.శ్రీ నరసింహ స్వామి ని దర్శించుకుని మొక్కులు సమర్పిస్తే పిల్ల పాపలు, కుటుంబీకులు, పాడి పంటలు పెరిగి సుఖ సంతోషాలతో జీవిస్తారనే ప్రగాఢ విశ్వాసం ఉంది. చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో గ్రామ ప్రముఖులు, పెద్దలు, భక్తులు, గ్రామస్తులు శ్రీ నరసింహ స్వామి దర్శనకు సుగమనం చేశారు. శ్రావణ మాసం చివరి వారంలో నర్సింగాపూర్ శ్రీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు.

# స్నేహానికి అర్థం చెప్పిన 2003 ఎస్ ఎస్ సి బ్యాచ్



## అమరుడైన మిత్రుడి కుటుంబానికి అండ

వాస్తవం : మద్దూరు
స్నేహం అంటే కేవలం కలిసి తిరగడం, సరదాగా గడపడం మాత్రమే కాదు.. కష్టకాలంలో తోడుగా నిలవడమని చాటి చెప్పారు 2003 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు.తమతో కలిసి చదువుకున్న ఆప్తమిత్రుడు కీర్తిశేషులు చిలుముల పరశురాములు అకాల మరణం చెందడంతో, ఆయన కుటుంబాని కి అండగా నిలిచారు. అందరూ కలిసి ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. పర్శరాములుకు ఇద్దరు కుమార్తెల భవిష్యత్తు కోసం పోస్టాఫీసులో రూ. 60,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశా రు. మిత్రుడు భౌతికంగా దూరమైనా,అతని కుటుంబానికి తాము న్నామంటూ భరోసా ఇచ్చిన 2003 బ్యాచ్ స్నేహితుల సేవా భావాన్ని పలువురు అభినందిస్తున్నారు.

# ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



వాస్తవం : హుస్నాబాద్
ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన హుస్నాబాద్ మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... మండలంలోని పోతారం (ఎస్) గ్రామానికి చెందిన పిల్లి రాకేష్ (28) అమ్మ, అన్న లతో కలిసి కిరాయి ఇంట్లో నివసిస్తున్నారు. కాగా తండ్రి రెండు సంవత్సరాల క్రితమే చనిపోయాడు. ట్రాక్టర్ నడుపుతూ, ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుండే రాకేష్ , కుటుంబ ఆర్థిక ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని లోలోనే మదన పడుతూ ఉండేవాడు. కొంతకాలంగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాకేష్ మనస్తాపానికి గురయ్యాడు. అమ్మ, అన్న వేములవాడకు వెళ్లగా బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి చీరె తో ఉరివేసుకుని తనువు చాలించాడని తెలిపారు.కాగా రాకేష్ అవివాహితుడు. గతంలో ఒకసారి ఇదేవిధంగా ఆత్మహత్యకు ప్రయత్నించగా సమయానికి ఆసుపత్రికి తీసుకెళ్లడంతో బ్రతికాడని తెలిపారు. ఘటన పై సమాచారం అందుకున్న పోలీసులు ఆత్మహత్యకు గల కారణాలను, తదితర వివరాలను సేకరిస్తున్నారు. మృతదేహా న్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రాకేష్ మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# తంగడపల్లిలో శ్రీవారి నవకలశ స్నపన తిరుమంజన వైభవం

## శ్రవణ నక్షత్రంలో 112 కలశాలతో అభిషేకం సహస్రనామ అర్చన మొగుడంపల్లి రాధేశం, వినీత, ఆధ్వర్యంలో అన్నదానం





వాస్తవం : చేవెళ్ల
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, తంగడపల్లిలో శ్రవణ నక్షత్రంలో శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ అలమేలుమంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి 112వ నవకళశ స్నపన తిరుమంజనం (అభిషేకం) భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పాలు, పెరుగు, తేనె, చందనం, పుష్పాలతో స్వామివారికి నిర్వహించిన అభిషేకం ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. అనంతరం సహస్రనామ అర్చనను విశేషంగా నిర్వహించగా భక్తులు స్వామివారి సన్నిధిలో కూర్చొని హరినామ స్మరణలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, హారతులతో ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో నిండిపోయింది. గ్రామంలోని వృద్ధులు, మహిళలు, యువతతో పాటు చిన్నారులు కూడా సంప్రదాయ దుస్తుల్లో హాజరై స్వామివారి దర్శనం చేసుకోవడం గ్రామీణ భక్తి వాతావరణాన్ని ప్రతిబింబించింది. కొందరు భక్తులు మొక్కులు తీర్చుకోగా, మరికొందరు కుటుంబ సమేతంగా హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం చుట్టూ భజనలు, గోవింద నామస్మరణలు మార్మోగుతూ ఆ ప్రాంతమంతా తిరుమల క్షేత్రాన్ని తలపించేలా మారింది. ఈ శుభసందర్భంగా మొగుడంపల్లి రాధేశం, వినీత, శ్రియన్స్ , మొగుడంపల్లి రవీందర్ ప్రేమలత, స్వామివారికి అభిషేక సేవను సమర్పించి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రసాదం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిలో గ్రామస్తులు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు క్రమ పద్ధతిలో కూర్చొని ప్రసాదాన్ని స్వీకరించడం విశేషంగా నిలిచింది. సేవా కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని వడ్డనలు చేయడం గ్రామీణ ఐక్యతను చాటింది. తంగడపల్లి గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తి పరంపర కొనసాగుతోందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఆలయం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండి ప్రతి పండుగ, ప్రతి శుభకార్యానికి ఆధ్యాత్మిక దిక్సూచి గా నిలుస్తోందని వారు తెలిపారు. భక్తి, సేవా భావం, సామూహిక సహకారం కలిసిన ఈ మహోత్సవం తంగడపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపతో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని భక్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి రాధేశం, వినీత, శ్రియన్స్ , మొగుడంపల్లి రవీందర్ ప్రేమలత, గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

వాస్తవం


# చెన్నూరులో ఘనంగా మహ్మద్ ప్రవక్త ర్యాలీ




భారీ పోలీస్ బందోబస్తు మధ్య శాంతియుతంగా నిర్వహణ

వాస్తవం : చెన్నూర్ ఆర్ సి

మహమ్మద్ ప్రవక్త జన్మదినం (మిలాద్-ఉన్-నబి) సందర్భంగా చెన్నూరు పట్టణంలో ముస్లిం సోదరులు అంగరంగ వైభవంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకల్లో ముస్లిం మత పెద్దలు, యువకులు, చిన్నపిల్లలు అత్యంత ఉత్సాహంతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణ పురవీధుల గుండా ఈ ర్యాలీ అత్యంత శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ భారీ ర్యాలీని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చెన్నూరు సీఐ బన్సీలాల్ ఆధ్వర్యంలో, శ్యాంపేట్ ఎస్ఐ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. శాంతిభద్రతలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ర్యాలీ ప్రశాంత వాతావరణంలో ముగిసేలా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముస్లిం మత పెద్దలు, యువకుల భారీ భాగస్వామ్యంతో చెన్నూరు పట్టణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.

# శాంతి, సౌభ్రాతృత్వంతో పండుగలు నిర్వహించుకోవాలి



ఈధ్ -మిలాద్-ఉన్-నబి పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు

ముస్లిం సోదరులకు ఈద్-మిలాద్-ఉన్-నబి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా బుధవారం ఈద్- మిలాద్-ఉన్-నబీ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలు శాంతియుత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఈసందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు ఈద్- మిలాద్-ఉన్-నబీ పండుగ శుభాకాంక్షలు తెలిపి కీర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ..రాజన్న సిరిసిల్ల జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని, హిందూ, ముస్లిం సోదరులు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ అన్ని పండుగలను పరస్పర సహకారంతో, సోదరభావంతో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.ఈద్-మిలాద్-ఉన్-నబీ వేడుకల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసి ర్యాలీ సజావుగా జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టామన్నారు.

# ఆసరా పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి

బీఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు

కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఇంటింటికీ తెలియజేస్తాం




వాస్తవం : చర్ల

ఆసరా పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని మండిపడ్డారు. ఆగస్టు 15న వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. మీ సేవా, ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరిగి వేల రూపాయలు ఖర్చు చేసినా ప్రజలకు పెన్షన్లు రాక ఆవేదన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులను పక్కన పెట్టారని, వారికి కూడా పెన్షన్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.జూన్ 2న లక్షా 50 వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. గతంలో కట్టిన ఇందిరమ్మ ఇళ్లకు 5 లక్షలు ఇవ్వకుండా 3 లక్షల 40 వేలు మాత్రమే ఇచ్చి లబ్ధిదారులను అప్పుల పాలు చేశారన్నారు. విద్యార్థులకు స్వయం ఉపాధి కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అని మీ సేవలో దరఖాస్తు చేయించుకుని తర్వాత రద్దు చేసి మోసం చేశారన్నారు.మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. గత ప్రభుత్వంలో బీద ఆడబిడ్డల పెళ్లి కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన మహిళలకు అబ్బాయి పుడితే 12 వేలు, అమ్మాయి పుడితే 13 వేలు ఇచ్చే కేసీఆర్ కిట్ పథకాలు అమలు చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ప్రతి మహిళకు 2500, 500లకే గ్యాస్ సిలిండర్, తులం బంగారం ఏదీ ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.రైతు కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఇబ్బందులు పడకుండా కేసీఆర్ 5 లక్షల రైతు బీమా కల్పించారని, ప్రతి ఏటా ఆగస్టు 14న ఎల్ఐసీలో ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాల్సి ఉండగా ఇంతవరకు కట్టలేదన్నారు. ఈ మధ్యలో రైతు చనిపోతే ఆ కుటుంబం పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రైతు భరోసా పూర్తిగా ఇవ్వలేదని, రైతు రుణమాఫీ అందరికీ చేయలేదని, కౌలు రైతులకు భరోసా లేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, 3600 నిరుద్యోగ భృతి లేదని, ఉద్యోగులకు డీఏ, పీఆర్సీ లేదని, రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదన్నారు. 6 గ్యారెంటీలు, 420 హామీలతో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పరిపాలనను మర్చిపోయిందని, ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు, మంత్రులు పార్టీ గొడవలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు.కేటీఆర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుండి 7 రోజుల పాటు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు తెలియజేస్తామని, ఇందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని తాతారావు తెలిపారు.

# దళితులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

గ్రామ సర్పంచిని వెంటనే సస్పెండ్ చేయాలి

మారుపాక అనిల్ కుమార్

డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**ఎల్కతుర్తి:** మండలం తిమ్మాపురం గ్రామంలో కొలుగూరి రమేష్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపురం గ్రామంలో దళితుడైన కొలుగూరి రమేష్‌పై దాడి చేసిన ఘటనను దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ తీవ్రంగా ఖండించారు. బుధవారం రోజున తిమ్మాపురం గ్రామానికి వెళ్లి కొలుగురు రమేష్ కలిసి దాడికి గల పూర్తి వివరాలను తెలుసుకొని అనంతరం విలేకరులతో మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన గ్రామ సర్పంచి ముప్పు మానస , ముప్పు మహేందర్ , ముప్పు అభిరాము వారిని ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే అరెస్టు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. దాడి జరిగి ఆరు రోజుల గడుస్తున్నా నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆందోళనకరం. గ్రామంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.ఈ ఘటనలో గ్రామ సర్పంచి పాత్రపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, గ్రామ సర్పంచిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. బాధితుడికి రక్షణ కల్పించడంతో పాటు, కుటుంబానికి న్యాయం చేయాలి. దళితులపై దాడులు, అవమానాలు, సామాజిక బహిష్కరణ వంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం వర్తించే అంశాలను పరిశీలించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కొలుగూరి రమేష్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.కేసులో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంలోని వర్తించే సెక్షన్లను నమోదు చేయాలి. గ్రామ సర్పంచిని వెంటనే సస్పెండ్ చేసి, ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక, వైద్య సహాయం అందించాలి.దళితులపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని మారుపాక అనిల్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి నిర్మల మనోహర్ రాష్ట్ర సమితి సభ్యులు రొంటాల దేవా , మర్రి శ్రీనివాస్, శనిగరపు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని అన్ని గ్రామాల్లో నేడు గ్రామసభలు

వాస్తవం : మనోహరాబాద్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మనోహరాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో నేడు ఎస్ఐఆర్ ప్రోగ్రాంపై గ్రామస భలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో ఓటరు జాబితాను చదివి వినిపించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఓటరు జాబితాలో పేర్లు,వివరాలపై ప్రజలు అవగాహన పొందేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల పరిధిలోని ప్రజలు గ్రామసభలకు హాజరై ఓటరు జాబితాను పరిశీలించి,అవసరమైన సూచనలు,అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.



# మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాలకు ప్రజలు దూరంగా ఉండాలి

**ఎస్ఐ జగదీశ్వర్**

**యువత చదువుపై దృష్టి సారించి ఉజ్వల భవిష్యత్తు నిర్మాణం చేసుకోవాలి**



వాస్తవం : చిగురుమామిడి

యువత మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ఉన్నత భవిష్యత్తును రూపొందించుకోవాలని ఎస్ఐ జగదీశ్వర్ అన్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో గత రెండు మూడు రోజులుగా గ్రామానికి చెందిన ఎర్రోజ్ దేవేందర్ అనే గ్రామస్తుడు మద్యం మత్తులో గ్రామ పంచాయతీ కార్యాలయం,ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాల్లో అనుమానస్పదంగా ఇంజక్షన్ సూదులు, పలు రకాల టాబ్లెట్స్ తో తిరుగుతూ కనిపించడంతో బుధవారం గ్రామస్తులు చిగురుమామిడి ఎస్ఐ జగదీశ్వర్ కు సమాచారం అందించగా ఎస్ఐ జగదీశ్వర్ పోలీస్ సిబ్బంది గ్రామానికి చేరుకొని మద్యం మత్తులో ఉన్న దేవేందర్ సంచరించిన ప్రాంతాలను పరిశీలించగా ఇంజక్షన్లు,దగ్గు,నొప్పులకు సంబంధించిన టాబ్లెట్స్ కవర్స్ ను గుర్తించారు,వాటిని పరిశీలించి దేవేందర్ కు డ్రగ్ పరీక్ష నిర్వహించగా నెగిటివ్ రాగా అక్కడ లభ్యమైన ఇంజక్షన్లు టాబ్లెట్స్ గురించి విచారించి ఆరతీయగా మద్యం మత్తు తగ్గకుండా ఉండటానికి వాడుతున్నాడని తేలింది.ఈ సందర్భంగా ఎస్ఐ జగదీశ్వర్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోనై చదువును పక్కన పెట్టి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు.యువత ప్రజలు క్రమశిక్షణతో ఉన్నప్పుడు మత్తు పదార్థాల జోలికి వెళ్ళరని అన్నారు.గంజాయి కొకైన్ పొగాకు వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తూ జీవితాన్ని సర్వనాశనం చేస్తాయన్నారు.మండలంలోని మెడికల్ షాపుల యజమానులు డాక్టర్ రాసిచ్చిన మందుల చిట్టి ఆధారంగానే రోగులకు దగ్గు,నొప్పులకు సంబంధించిన మందులు,ఇంజక్షన్లు ఇవ్వాలని సూచించారు.మండలంలో ఎక్కడైనా మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల సరఫరా జరుగుతున్నట్లు తెలిస్తే మండల ప్రజలు తమకు సమాచారం అందించాలన్నారు.

# కుప్పకూలిన ఇల్లు.. మహిళ మృతి



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం మామిడిపల్లిలో బుధవారం తెల్లవారుజామున ఇల్లు కుప్పకూలడంతో గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. శిథిలావస్థలో ఉన్న ఇల్లుకూలడంతో ఇంట్లో నిద్రిస్తున్న గుమ్మడి లక్ష్మి(40) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.పురాతనమైన ఇల్లు కావడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇల్లు ఒక్కసారిగా కూలడంతో లక్ష్మి శిథిలాల కింద చిక్కుకుపోయి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.సమాచారం అందుకున్న స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

# బైరాన్‌పల్లి నెత్తుటి గాథకు 78 ఏళ్లు

**నేటికీ న్యాయం కోసం ఎదురుచూపులే**

**118 మంది అమరుల త్యాగానికి గుర్తింపేది?**

**30 మందికే పెన్షన్..**

**అదీ కొంతమందికే అందుతున్న వైనం**

**బాధిత కుటుంబాలకు ఇంటి స్థలం, రెండెకరాల భూమి హామీ ఏమైంది?**







వాస్తవం : మద్దూరు

దూల్మిట్ట మండల పరిధిలోని బైరాన్‌పల్లి గ్రామం పేరు వినగానే తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలోని ఒక విషాద ఘట్టం కళ్లముందు కదలాడుతుంది. నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల దురాగతాలకు ఎదురు నిలిచిన ఈ గ్రామం 1948 ఆగస్టు 27న జరిగిన మారణకాండతో చరిత్రలో చెరగని ముద్ర వేసుకుంది. ఈ దారుణ ఘటనకు 2026 ఆగస్టు 27 నాటికి 78 ఏళ్లు పూర్తవుతుండగా.. 79వ వర్ధంతి సందర్భంగా అమరుల కుటుంబాల్లో మాత్రం నాటి త్యాగాలకు తగిన గుర్తింపు, ప్రభుత్వ ఆదరణ అందలేదన్న ఆవేదన వ్యక్తమవుతోంది.రజాకార్లను ఎదిరించిన బైరాన్‌పల్లి నిజాం పాలనలో రజాకార్ల ఆగడాలు తీవ్ర స్థాయికి చేరిన సమయంలో బైరాన్‌పల్లి గ్రామస్తులు వారి దోపిడీలు, దౌర్జన్యాలకు ఎదురు నిలిచారు. గ్రామ రక్షణ కోసం స్థానిక యువకులు రక్షక దళాలుగా ఏర్పడి గ్రామాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నించారు. రజాకార్లు పలుమార్లు గ్రామంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించినప్పటికీ గ్రామస్తులు ప్రతిఘటించారు. కేంద్ర ప్రభుత్వ డిజిటల్ జిల్లా రిపోజిటరీ వివరాల ప్రకారం.. బైరాన్‌పల్లి ప్రజలు రజాకార్లను అడ్డుకునేందుకు గ్రామంలో రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. గ్రామం మధ్యలోని బురుజును రక్షణ కేంద్రంగా ఉపయోగించుకున్నారు. రజాకార్ల దాడి సమయంలో గ్రామస్తులు తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ భారీ ఆయుధాలతో వచ్చిన దళాల ముందు చివరకు గ్రామ రక్షణ బలగాలు నిలువలేకపోయాయి.1948 ఆగస్టు 27.. నెత్తుటి చరిత్ర 1948 ఆగస్టు 27న తెల్లవారుజామున రజాకార్లు, నిజాం దళాలు బైరాన్‌పల్లిపై పెద్ద ఎత్తున దాడికి పాల్పడ్డాయి. గంటల తరబడి కాల్పులు జరిగిన అనంతరం గ్రామంలోకి ప్రవేశించిన దుండగులు గ్రామస్తులను పట్టుకుని కాల్చివేశారని చారిత్రక వృత్తాంతాలు పేర్కొంటున్నాయి. రికార్డులు,పలు చారిత్రక కథనాల ప్రకారం ఈ దాడిలో 118 మంది గ్రామస్తులు ప్రాణాలు కోల్పోయారు. బైరాన్‌పల్లితో పాటు సమీపంలోని కూటిగల్ గ్రామంపైనా దాడి జరిగి పలువురు గ్రామస్తులు మృతిచెందారు.ఈ ఘటనను తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో అత్యంత విషాదకరమైన సంఘటనల్లో ఒకటిగా పేర్కొంటారు. బైరాన్‌పల్లి నరమేధాన్ని తెలంగాణ చరిత్రలో ఒక కీలక ఘట్టంగా పాఠ్యాంశాల్లో కూడా ప్రస్తావించారు.అమరుల త్యాగాలకు తగిన గుర్తింపు ఏది?నాటి నరమేధంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు తరతరాలుగా ఆ విషాదాన్ని మోస్తూనే ఉన్నాయి. అమరుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి మరింత గౌరవం, ఆర్థిక భరోసా, శాశ్వత గుర్తింపు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామస్తుల వాదన ప్రకారం.. నాటి పోరాటంతో ప్రత్యక్షంగా సంబంధం ఉన్న కుటుంబాల్లో అర్హులైన వారికి స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ అందాల్సి ఉండగా, ప్రస్తుతం సుమారు 30 మందికి మాత్రమే పెన్షన్ మంజూరైందని, అందులోనూ కొంతమందికే క్రమం తప్పకుండా అందుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా బైరాన్‌పల్లి పోరాట కుటుంబాలకు పెన్షన్ అందకపోవడంపై వార్తా కథనాలు వెలువడ్డాయి. 2022లో ప్రచురితమైన ఒక నివేదికలో 28 మందికి మాత్రమే పెన్షన్ మంజూరైందని, మరికొందరు అర్హులు ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్థుల వాదనగా పేర్కొన్నారు.ఇంటి స్థలం, రెండెకరాల భూమి హామీ ఎక్కడ? రజాకార్ల దాడులకు గురై కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఇంటి స్థలం, రెండు ఎకరాల భూమి అందిస్తామని ప్రభుత్వాల నుంచి హామీలు వచ్చాయని బాధిత కుటుంబాలు చెబుతున్నాయి. అయితే ఆ హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాటి త్యాగాలను గుర్తిస్తూ అమరుల కుటుంబాల కు శాశ్వత భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఇప్పటికైనా వారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించాలని గ్రామస్తులు కోరుతు న్నారు. కేవలం సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం కా కుండా అమరుల కుటుంబాల జీవన పరిస్థితులను గుర్తించి ఆర్థిక, భూ, నివాస పరమైన సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. చరిత్రను భావితరాలకు అందించా లి. బైరాన్‌పల్లి పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు గ్రామంలో ఉన్న బురుజు, అమరవీరుల స్మారక చిహ్నాలను మరింత అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. నాటి పోరాట చరిత్రను విద్యార్థులకు, యువతకు వివరించేలా ప్రత్యేక చరిత్ర కేంద్రం లేదా అమరవీరుల స్మారక భవనం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కూడా గతంలో వినిపించింది. మాటల్లో నివాళి కాదు.. కుటుంబాలకు భరోసా కావాలి. ప్రతి ఏడాది ఆగస్టు 27న బైరాన్‌పల్లిలో అమర వీరులను స్మరించుకుం టారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు నివాళులు అర్పిస్తారు. కానీ 118 మంది అమ రుల త్యాగాల వెనుక మిగిలిన కుటుంబాల సమ స్యలు మాత్రం ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదని గ్రామ స్తులు అంటున్నారు. రజాకార్ల తూటాలకు ఎదురొడ్డి ప్రాణా లర్పించిన బైరాన్‌పల్లి అమరుల త్యాగం కేవలం చరిత్ర పుస్తకాల్లోని ఒక అధ్యాయం కాకుండా.. భావి తరాలకు స్ఫూర్తి గా నిలవాలి. అదే సమయంలో ఆ త్యాగాల వారసులైన కు టుంబాలకు ప్రభుత్వ పరంగా తగిన గుర్తింపు, పెన్షన్, భూ మి, నివాస సదుపాయాలు కల్పించి న్యాయం చేయాలని గ్రా మస్తులు కోరుతున్నారు. అమరుల త్యాగాలను స్మరించుకో వడం మాత్రమే కాదు.. వారి కుటుంబాల కన్నీళ్లు తుడవాలి అన్నదే బైరాన్‌పల్లి ప్రజల ప్రధాన ఆకాంక్ష.



**జీడికంటి సుధాకర్**
**ఉమ్మడి మద్దూరు మండల రిపోర్టర్**